


# విభారె
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL  ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి  శనివారం 21-10-2023  సంపుటి : 06  సంచిక : 48  పేజీలు : 8  వెల : రూ 3-00

# సుప్రీం కోర్టులో చంద్రబాబు ఫైబర్ నెట్ కేసు విచారణ

## నవంబర్ కి వాయిదా వేసిన ధర్మాసనం

న్యూఢిల్లీ,తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ముందస్తు బెయిల్ పిటిషన్ పై విచారణ వాయిదా పడింది. సుప్రీంకోర్టులో తదుపరి విచారణ నవంబర్ 8 వ తేదీకి వాయిదా పడింది. చంద్రబాబుతరఫున లాయర్ సిద్ధార్థ లూథ్రా వాదనాలు వినిపించారు.. సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపిస్తూ.. ఇప్పటికే మూడు ఎఫ్ఐఆర్ లు నమోదు చేయగా ఒక దానిపై తీర్పును కోర్టు రిజర్వ్ చేసిందని అత్యున్నతన్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. ఈ క్రమంలో విచారణను వాయిదా వేయాలని కోర్టును అభ్యర్థించారు. దీనిపై ప్రభుత్వ లాయర్ స్పందిస్తూ.. కస్టడీలో ఉన్న వ్యక్తికి సంబంధించి అరెస్టు అనే ప్రశ్నఉత్పన్నం కాదని చెప్పారు. ఆ కేసులోనూ జ్యుడీషియల్ కస్టడీ కొనసాగుతుందని కోర్టుకు తెలిపారు. దీంతో విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. ఫైబర్ నెట్ కేసులో మిగతా అందరికీ బెయిల్ మంజూరు చేసిన ఏపీ హైకోర్టు.. చంద్రబాబు పిటిషన్ ను మాత్రం తోసిపుచ్చిన విషయం తెలిసిందే. దీంతో చంద్రబాబు తరఫు లాయర్లు సుప్రీం కోర్టులో పిటిషన్దాఖలు చేశారు. ఈ పిటిషన్ ను శుక్రవారం విచారణకు వచ్చింది. . జస్టిన్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా ఏం.త్రివేదిలతో కూడిన ధర్మాసనం ముందు చంద్రబాబు లాయర్ సిద్ధార్థ్ లూథ్రా వాదనలువినిపించారు.

# చదువుల తల్లిగా దుర్గమ్మ

**మూలానక్షత్రంతో సరస్వతీదేవి అలంకారంలో అమ్మవారు**
**అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి పూజలు చేసిన సిఎం జగన్**
**భారీగా తరలివచ్చి దర్శనం చేసుకున్న భక్తులు**

యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. శుక్రవారం తెల్లవారుజామున 2 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు అమ్మవారి దర్శనానికి భక్తులను అనుమతించనున్నారు.అంతకుముందు సీఎం వైఎస్ జగన్ శుక్రవారం మధ్యాహ్నం విజయవాడకు చేరుకున్నారు. కనకదుర్గ అమ్మవారి ఆలయా నికి చేరుకోగానే ఆలయం అధికారులు, వైదిక కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దుర్గగుడి చిన్న రాజగోపురం వద్ద జగన్‌కు ఆలయ అర్చకులు పరివేష్టం చుట్టారు. దసరా శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా మూలా నక్షత్రం రోజున సీఎం జగన్ అమ్మవారిని దర్శించు కున్నారు. వేద పండితులు సీఎం జగన్ ను ఆశీర్వదించి, అమ్మవారి తీర్థ, ప్రసాదాలు అందజేశారు. సీఎం జగన్ వస్తున్నారని ఆలయ అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. పోలీసులు సైతం భద్రతా కట్టుదిట్టం చేశారు. అమ్మవారి జన్మనక్షత్రం మూలా నక్షత్రం శుక్రవారం కావడంతో సరస్వతీ దేవి రూపంలో దుర్గమ్మ భక్తులకు అనుగ్రహించారు. అమ్మవారి జన్మనక్షత్రం కావడంతో నేడు భక్తులు భారీ సంఖ్యలో అమ్మవారిని దర్శించుకునేందుకు విజయవాడ ఇంద్రకీలాదికి పోటెత్తారు.



అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన అనంతరం ఆలయం అభివృద్ధిపై సీఎం జగన్.. అధికారులు, ప్రజాప్రతినిధులతో చర్చించారు. దుర్గ గుడిలో కార్యక్రమాలు ముగించుకున్న అనంతరం విజయవాడ నుంచి తాడేపల్లి నివాసానికి సీఎం జగన్ బయలుదేరారు. ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. అక్టోబర్ 15న ప్రారంభమైన ఉత్సవాలు ఈ నెల 24 వరకూ కొనసాగనున్నాయి. రోజుకో అలంకారంలో అమ్మవారు దర్శనమిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజైన గురువారం మహాచండీ దేవిగా దర్శనమిచ్చారు. ఉదయం నుంచే అమ్మవారి దర్శనానికి భక్తులు బారులు తీరారు.

# ఏపీ హేట్స్ జగన్ పుస్తకం విడుదల

విజయవాడ, అక్టోబరు 20, ఏపీ హేట్స్ జగన్ పేరుతో టీడీపీ పుస్తకాన్ని విడుదల చేసింది. టీడీపీ కేంద్ర కార్యాలయంలో పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. విద్యుత్ ఛార్జీల భారం రూ.64 వేల కోట్లు వేశారని.. నాసిరకం మద్యంతో 35 లక్షల మందిని రోగాల బారిన పడేలా చేశారని పుస్తకంలో వివరించారు. రాష్ట్రాన్ని సీఎం జగన్మోహన్ రెడ్డి అన్ని విధాలా భ్రష్టు పట్టించారని ఈ కార్యక్రమంలో పాల్గొన్న నేతలు అన్నారు. నాసిరకం మద్యం వల్ల 30 వేలమంది ప్రాణాలు పోయాయన్నారు. ఉచిత ఇసుక విధానం రద్దు వల్ల భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయారని టీడీపీ ఆరోపించింది. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారని జగన్ చెప్పారని.. అధికారంలోకి వచ్చిన వారంలో సీపీఎస్ రద్దుచేస్తామన్నారు.. చేశారా? అని టీడీపీ నేతలు ప్రశ్నించారు. ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ ఇస్తామన్నారు.. ఇస్తున్నారా? 25 మంది ఎంపీలనిస్తే ప్రత్యేక హోదా తెస్తానన్నారు.. తెచ్చారా? ? పోలవరం పూర్తి చేస్తానన్నారు.. చేశారా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో.. ఒక్కటైనా నెరవేర్చారా చెప్పాలని డిమాండ్ చేశారు. రూ.5కే అన్నం పెడుతుంటే దాన్ని రద్దుచేసి పేదల కడుపు కొట్టారని మండిపడ్డారు. 2.30 లక్షల ఉద్యోగాలన్నారు.. నాలుగేళ్లు దాటింది.. ఇంకెప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టును సున్నా నుంచి 74 శాతం పూర్తిచేశాము కానీ.. రివర్స్ టెండరింగ్ పేరుతో పోలవరాన్ని పూర్తి చేయట్లేదన్నారు. ఉచితంగా ఇసుక ఇస్తుంటే రద్దుచేసి కార్మికుల పొట్టకొట్టారన్నారు. ఏడాదికి 5 లక్షల ఇళ్లన్నారు.. కనీసం 2 లక్షలు ఇళ్లైనా కట్టారా చెప్పాలన్నారు. చంద్రబాబును ఎలాంటి ఆధారం లేకుండా అక్రమ కేసులో అరెస్ట్ చేశారని, గత 40 రోజులుగా రాజమండ్రి జైల్లో ఎలా నిర్బంధించిందీ గవర్నర్ కి వివరించామని తెలిపారు.

# సీఎం పదవికంటే ప్రజల భవిష్యత్తే ముఖ్యం: పవన్ కల్యాణ్



మంగళగిరి: సీఎం పదవి కంటే ప్రజల భవిష్యత్తే ముఖ్యమని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా పోయేలా.. జనసేన, తెదేపా ప్రభుత్వం వచ్చేలా ముందుకెళ్దామని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. శుక్రవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నేతల సమావేశంలో పవన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. " సీఎం స్థానం పట్ల ఏరోజూ విముఖత చూపలేదు.. సుముఖతతోనే ఉంటా. కానీ, ఈరోజు మన ప్రాధాన్యం సీఎం పదవికంటే ప్రజల భవిష్యత్తు ముఖ్యం. ప్రజల భవిష్యత్తు బాగుండాలన్నదే జనసేన ఆకాంక్ష. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా పనిచేయాలి. ప్రతికూల సమయంలోనే నాయకుడి ప్రతిభ తెలుస్తుంది. తెదేపా-జనసేన ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేయాలి. వచ్చే ఎన్నికల్లో జనసేన జయకేతనం ఎగురవేయాలి. ఆ దిశగానే తెదేపాతో కలిసి వెళ్తున్నాం. రాష్ట్రానికి మనం బలమైన దిశానిర్దేశం చేయాల్సిన ఆవశ్యకత ఉంది. ఒకరి అండదండలు లేకుండా జనాదరణతో ఇంతదూరం వచ్చాం. 150 మంది క్రియాశీల సభ్యులతో పార్టీ ప్రారంభమైంది. ప్రస్తుతం పార్టీలో 6.5లక్షల మందికి పైగా సభ్యులు ఉన్నారు. పార్టీ పరంగా ఏ నిర్ణయమైనా నేను ఒక్కడినే తీసుకునేది కాదు. ప్రజల్లో ఉన్న భావాన్ని పలు నివేదికల ద్వారా తెప్పించుకున్నాం. మన పార్టీకి కళ్లు, చెవులు క్రియాశీల సభ్యులే. క్రియాశీల సభ్యుల అభిప్రాయాలు నివేదిక రూపంలో తీసుకుంటున్నాం. వచ్చే ఎన్నికల్లో చిన్న చిన్న ఇబ్బందులున్నా సరిచేసుకుని ముందుకెళ్లాలి" అని పార్టీ శ్రేణులకు సూచించారు.

# రాష్ట్రానికే తలమానికంగా గజ్వేల్‌ను తీర్చిదిద్దుతాం: సీఎం కేసీఆర్

మేడ్చల్: త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భారాస హ్యాట్రిక్ విజయం సాధించి అధికారంలోకి వస్తుందని సీఎం కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం తూంకుంటలో కన్వెన్షన్‌హాలులో గజ్వేల్ నియోజకవర్గ భారాస నేతలతో కేసీఆర్ సమావేశమ య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 95 నుంచి 100 అసెంబ్లీ స్థానాలు గెలవనున్నామని పార్టీ శ్రేణులకు చెప్పారు. రాష్ట్రానికే తలమానికంగా గజ్వేల్‌ను తీర్చిదిద్దు తామని ప్రకటించారు. ఇకపై ప్రతి నెలలో ఒకరోజు గజ్వేల్ నియోజకవ ర్గానికి కేటాయిస్తానని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఒక్క నిరుపేద కూడా ఉండొద్దన్నదే తన లక్ష్యమని స్పష్టం చేశారు. గజ్వేలులో జరిగిన అభివృద్ధితో సంతృప్తి పడొద్దని.. చేయాల్సింది ఇంకా చాలా ఉందన్నారు. ఒక విడత మాత్రమే అభివృద్ధి పనులు జరిగాయి.. గజ్వేలులో రెండో విడతలో మరింత అభివృద్ధి పనులు జరుగుతాయని పేర్కొన్నారు. గజ్వేల్‌ను వదిలిపెట్టి పోయేది లేదన్నారు. తనను ఎంత మెజార్టీతో గెలిపిస్తారనేది ప్రజల దయ అన్నారు. కామారెడ్డిలో పోటీ చేయడానికి కొన్ని కారణాలు ఉన్నాయని పార్టీ నేతలకు వివరించారు."గతంలో తెంగాణ నేతలకు టికెట్లు కేటాయించేటప్పుడు దారుణమైన పరిస్థితులు ఉండేవి. పార్టీ టికెట్ల కోసం పోయిన నేతలను చులకనగా చూశారు. గతంలో రాష్ట్రంలో ఎక్కడ చూసినా నీటిబిందెల ప్రదర్శన ఉండేది. ఇప్పుడు ఎక్కడైనా రోడ్లపై బిందెలు కనిపిస్తున్నాయా? చివరికి అవమానాలు దిగమింగి.. అనేక పోరాటాలు చేసి తెలంగాణ తెచ్చుకున్నాం. వలసపోయిన రైతులు మళ్లీ గ్రామాలకు రావాలనే లక్ష్యంతో పనిచేశాం. వ్యవసాయ స్థిరీకరణ జరిగితేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి. సాగు ఖర్చుల కోసం రైతులకు డబ్బులు ఇవ్వాలనే ఆలోచన ఎవరికైనా వచ్చిందా? మిషన్ భగీరథకు స్ఫూర్తి సిద్ధిపేటలో అమలు చేసిన తాగునీటి పథకమే" అని కేసీఆర్ వివరించారు.



కేసీఆర్‌తో పాటు సమావేశంలో మంత్రి హరీశ్‌రావు, ఒంటేరు ప్రతాపరెడ్డి, రఘోత్తమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఏపీ సర్కార్ గుడ్‌న్యూస్

విజయవాడ: నిరుద్యోగులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. నిరుద్యోగులకు వీలైనంత మేలు చేయాలనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచనకి అనుగుణంగా గ్రూప్-2లో అదనంగా 212 పోస్టులను పెంచుతూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. గతంలోనే గ్రూప్-2లో 508 పోస్టుల భర్తీకి ప్రభుత్వం జీవో జారీ చేసింది. పోస్టుల సంఖ్య పెంచాలని నిరుద్యోగుల అభ్యర్థనకు సీఎం సానుకూలంగా స్పందించారు. సీఎం జగన్ ఆదేశాలతో అన్ని విభాగాలను మరోసారి ఖాళీల వివరాలని తెప్పించుకున్న జీఏడీ.. పరిశీలన తర్వాత అదనంగా 212 పోస్టులు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. త్వరలోనే మొత్తం 720 పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనుంది.

# వెలుగోడులో స్పందనకు 117 దరఖాస్తులు

## జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 20 :-జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన వినతులకు నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం వెలుగోడు మండల కేంద్రంలోని తాశీల్ధార్ కార్యాలయ ఆవరణలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులను జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య ఇతర జిల్లాధికారులు దరఖాస్తుదారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి, మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, జెడ్పిటిసి అమీరున్ బీ, ఎంపీపీ లాలం రమేష్, కోఆప్షన్ జడ్పిటిసి సయ్యద్ సులేమాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ రెవెన్యూ విభాగానికి సంబంధించి 38 శాతం పెండింగ్ కేసులు ఉన్నాయని సంబంధిత విఆర్వోలు దృష్టి పెట్టి సీరియస్ గా తీసుకొని పరిష్కరించకపోతే కఠిన తీవ్ర చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి ముగింపు దశకు తీసుకురావాలన్నారు. రీ సర్వే ప్రక్రియపై చాలా గ్రామాల నుండి ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో విఆర్ఓలు అప్రమత్తంగా ఉండి సీరియస్ గా



వ్యవహరించాలన్నారు. రీఓపెన్ అయిన కేసులను వెంటనే క్లియర్ చేయాలన్నారు. మండల స్థాయిలో వచ్చిన 117 ప్రజా ఫిర్యాదులపై సంబంధిత అధికారులు పూర్తిస్థాయి దృష్టి సారించి నిర్ణీత కాల వ్యవధిలో గా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ×జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత 5 నెలల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై అసంతృప్తి ఉన్నట్లు సర్వేలో వెల్లడైందని రెవెన్యూ సిబ్బంది, అధికారులు ప్రజలు సంతృప్తి చెందే స్థాయిలో ఫిర్యాదులను పరిష్కరించాలని వచ్చే నెల రోజుల్లో సమస్యలు అన్ని పూర్తిస్థాయిలో పరిష్కారం కావాలని ఆదేశించారు. వీఆర్వోలు సరిగా పని చేయకపోతే సస్పెండ్ చేసేందుకు కూడ వెనుకాడమని ఆయన స్పష్టం చేశారు. ప్రతిరోజు 100 ఎకరాల గ్రౌండ్ టూథింగ్ జరగాలన్నారు. ప్రతిరోజు సచివాలయాల్లో 3 నుండి 5 గంటల వరకు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసుకొని సమస్యల పరిష్కారంపై చర్యలు తీసుకోవాలన్నారు.

# సంక్షేమ పథకాల కరపత్రాలతో గడపగడపకు

## శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి ఎమ్మెల్యే

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 20:- శుక్రవారం నంద్యాల మండలంలోని చాబోలు గ్రామంలో 160వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామ వైసిపి నాయకులు స్వాగతం పలికారు. గ్రామంలో ప్రతి గడపకు వెళ్లి లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరిస్తూ సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయంటూ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నంద్యాల శాసనసభ్యులు శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గంలో వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిని కూడా ముందుకు తీసుకెళ్తూ ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క మాటను నెరవేరుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు.



ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వర రెడ్డి. తాహాసిల్దార్ శ్రీనివాసులు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ యుగంధర్ రెడ్డి , ఎంపీడీవో సుగుణ శ్రీ , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పురుషోత్తం రెడ్డి,సర్పంచ్ మౌనిక, ఎంపీటీసీ చెన్నయ్య, ఉపసర్పంచ్ హుస్సేన్ భాషా,నగనందరెడ్డి,రాజగోపాల్ రెడ్డి,మదర్ సా,తిమోతి, బాల ఉసేని, పాలమాభు, విశాల్ రెడ్డి మధు గోపాల్ రెడ్డి వేణుగోపాల్ రెడ్డి, మహేష్, శివ నారాయణ ,మరియు వైసిపి కార్యకర్తలు సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# సంపాదకీయం

శనివారం 21-10-2023

## అన్నివర్గాలకు చేరువయ్యేలా బిజెపి వ్యూహం

గత పదేళ్ల బిజెపికి..గతంలో ఉన్న బిజెపిని పోల్చిచూస్తే దేశంలో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. అన్ని వర్గాలను, ప్రాంతాలను ఆకట్టుకోవడంలో బిజెపి నాయకత్వం విజయం సాధించింది. దీనికితోడు భారీతయుల ఏకీకరణ మంత్రం బాగా పనిచేస్తోంది. సామాజిక మాధ్యమాలను పరిశీలిస్తే ఈ దేశం ఏకీకరణపై నిరంతరం సోషల్ మీడియా చురుకుగా పనిచేస్తోంది. అలాగే కులరహిత సమాజం కోసం పనిచేయడం ద్వారా ఏకీకృత భారతాన్ని సాధించాలన్న సంకల్పం కూడా కనిపిస్తోంది. ఈ క్రమంలో భారతదేశంలో కులాలకు అతీతంగా అన్ని వర్గాలను కలుపుకుపోయేలా చేస్తున్న ప్రయత్నాలను గమనించవచ్చు. గతంలో పలు పార్టీలకు ఉన్న ఓటు బ్యాంకును బిజెపి క్రమంగా దెబ్బతీస్తూ వచ్చింది. తాజాగా ఐదు రాష్ట్రాల ఎన్నికలు జరుగుతున్న వేళ ..కులగణన పేరుతో రాజకీయ లబ్ది పొందాలనుకుంటున్న పార్టీలకు చెక్ పెట్టింది. ఈ విషయంలో మోడీ కులగణను తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది భారతీయ సమాజాన్ని చీలుస్తుందని ప్రకటించారు. మరోవైపు కలురహిత సమాజం కావాలని డిమాండ్ చేస్తున్న పార్టీలన్నీ తమ స్వార్థ రాజకీయాల కోసం ఇప్పుడు కులగణనను తెరపైకి తెచ్చాయి. అయితే అన్నివర్గాలను దరిచేర్చు కోవడం ద్వారా బిజెపి ఎదుగుతూ వస్తోంది. ఈ క్రమంలో గతంలో ఉన్న బిజెపికి..నేటి బిజెపికి స్పష్టమైన తేడాను గమనించవచ్చు. ఒకప్పుడు అగ్రవర్ణాల పార్టీగా ఉన్న బిజెపి ఇప్పుడు అందరి పార్టీగా అవతరిం చింది. ఇది కాంగ్రెస్ తదితర పార్టీలకు మింగుడు పడడం లేదు. బిసి కులానికి చెందిన మోడీఈ గత పదేళ్లుగా అధికారంలో ఉన్నారు. ఇప్పుడు పరిస్థితి మారింది. ఒకప్పుడు బ్రాహ్మణ, వ్యాపారవర్గ పార్టీగా ముద్ర పడిన భారతీయ జనతాపార్టీ బీసీలకు అండగా నిలిచింది. ఆ పార్టీలో ఇప్పుడు అనేకులు బిసివర్గానికి చెందిన నేతలు ఉన్నారు. తెలంగాణను తీసుకుంటే బండి సంజయ్, లక్ష్మణ్, ఈటెల రాజేందర్, కుమార్‌లకు పార్టీ అత్యధిక ప్రాధాన్యం ఇచ్చింది. ఎపిలో సోము వీర్రాజును అధ్యక్షుడిని చేసింది. బీసీలకు సాధికారత ఇచ్చే పార్టీ అని రుజువు చేసుకుంది. బీసీలు అధికంగా ఆకర్షితులవుతున్న పార్టీగా బిజెపి గుర్తింపు పొందింది. హిందూత్వ రాజకీయాలను కొనసాగిస్తూనే దేశంలో అణగారిన వర్గాలకు అండగా నిలిచే పార్టీగా నిలిచింది. రామ్‌నాథ్ కోవింద్, ద్రౌపది ముర్ములను రాష్ట్రపతులుగా చేసి మంచి గౌరవాన్ని పొందింది. బీసీల ఉద్యోగాలను సంతృప్తి పరచడమే కాక, వారికి రాజకీయ అండ కల్పిస్తోంది. తెలంగాణలో జిల్లా కేంద్రాలలో,చిన్న పట్టణాలలో యువకులు బీజేపీపై ఆకర్షణతో ఉన్నారన్నది సుస్పష్టం.ఇలాంటి యువకుల ఉత్సాహాలకు బిజెపి రాజకీయ అండదండలు కల్పిస్తోంది. మున్నూరు కాపు, ముదిరాజ్, గౌడ, యాదవ కులాల యువకులు ఆ పార్టీ కార్యకర్తల్లో అధికంగా ఉన్నారు. ఈ మధ్య ఈటల రాజేందర్ నిర్వహించిన ముదిరాజ్ సభకు లభించిన ఆదరణ అంతాఇంతా కాదు. ఇది కేవలం కుల సమీకరణగా చూడరాదు. బిసి నాయకులకు లభిస్తున్న ఆదరణగా చూడాలి. బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశం లేదని మీడియా బల్లగుద్ది చెబుతున్నా యువత మాత్రం బిజెపి వైపు ఆకర్శితులు అవతున్నారు. ఈటల రాజేందర్ లాంటి నేతు బిజెపిని వదిలిపెట్టకుండా ఉండడానికి కారణం కూడా బీజేపీ ఇస్తున్న ప్రాధాన్యంగానే గుర్తించాలి. బిజెపికి ఒక వ్యూహముంది, అందులో ఈటల లాంటి నేతలకు స్థానముందని రుజువు చేసింది. బీజేపీ ప్లాన్ ప్రకారం, ఆ పార్టీ 20కి పైగా సీట్లు సంపాదించి, ప్రభుత్వ నిర్మాణంలో కీలకపాత్రధారి కావాలన్న ప్లాన్‌లో ముందుకు సాగుతోంది. అది సాధ్యం కాక పోయినా, కాంగ్రెస్ మాత్రం గెలవకుండా చూడాలన్న ప్రణాళిక కూడా బిజెపి వ్యూహంలో ఉంది. తెలంగాణలో కాంగ్రెస్ బీసీ టికెట్లు 34 నుంచి 28కి, అటునుంచి ఒకటో రెండో కిందికి దిగిపోతున్నాయి. ఇప్పటికే ప్రకటించిన జాబితాలో ఇచ్చిన పన్నెండు సీట్లలో నాలుగైదు పాతవే. ఎటూ గెలవని సీట్లను బీసీలకు ఇచ్చే ఆనవాయితీ ఈసారి కూడా కొనసాగింది. బీసీలకు ఈ సారి కూడా బొటాబొటి సీట్లతో సరిపెట్టంది. ఈఎన్నికలు జీవన్మరణ పోరాటం వంటివే అయినా తన పాతపద్దతి లోనే సీట్ల కేటాయింపు సాగించింది. ఓటర్లలో సగానికిపైగా వెనకబడిన సామాజిక వర్గాలవారే ఉన్నారు, వారు మునుపటి వలె తమ ఓటు విలువ గురించి బాగా తెలుసు. పార్టీని నమ్మితే వారే గెలిపిస్తారన్న స్పృహ కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వానికి కలగడం లేదు. జాతీయస్థాయిలో పార్టీ నాయకత్వమేమో, మహిళా కోటాలో కూడా ఓబీసీ వాటాను సాధ్యం చేస్తామని అంటుంది, రాష్ట్రస్థాయిలోనేమో, ఆచరణాత్మకత సాకుతో, పూర్తి భిన్నమయిన వైఖరి చూపిస్తుంది. ఇదే బిజెపికి కలసి వచ్చేలా ఉంది. దళితులు,బిసిలకు టిక్కెట్లు కేటాయించడంలో బిఆర్‌ఎస్, కాంగ్రెస్‌లు పెద్దగా పట్టించుకోవడం లేదన్నది నూటికి నూరుపాళ్ళు నిజం. కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ల మీద డిక్లరేషన్లు ప్రకటిస్తూ పోతోంది. తీరా వాటిని అమలుచేయవలసి వచ్చేసరికి డీలా పడుతోంది. విద్యా ఉద్యోగాల్లో బీసీలకు పార్టీ టెకెట్లు ఇవ్వడానికి అదే పార్టీ తటపటాయి స్తోంది. బిసిలు, ఇతర సామాజిక వర్గాలకు టిక్కెట్లు ఇవ్వడంలో ఒక కుటుంబంలో ఒకరికే టికెట్ అన్న అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులాలవారీ జనాభాలెక్కలు తీస్తామని చెప్పడం తప్ప, దానిని ఆచరణలో మాత్రం చూపడం లేదని తేలిపోయింది. టిక్కెట్ల కేటాయింపుల్లో షెడ్యూల్డు కులాలు, తెగలకు తగిన నిష్పత్తిలో సీట్లు కేటాయించడం లేదు. అందుకే దేశానికి బీసీ ప్రధానమంత్రినే అందించాం.. కేంద్ర కేబినెట్‌లో పదులకొద్దీ బీసీ మంత్రులను తీసుకున్నాం అని చెప్పుకునే బీజేపీ కులగణను మాత్రం అంగీకరించడం లేదు. అయితే అన్ని పార్టీలది ఓటు యంత్రాల వేట అని తేలిపోయింది

## బీజేపీ సీనియర్ నేత సలాది రామకృష్ణ ఆధ్వర్యంలోపోనుగుపాటి, నందం, ఇళ్లను సత్కరించిన శ్రేణులు



జిల్లా అధ్యక్షులుగా నియమితులైన పోనుగుపాటి శ్రీనివాస్ ను.జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఇళ్ల సత్యనారాయణను,రాష్ట్ర మహిళా మోర్చా జోనల్ ఇంచార్జిగా నియామకం అయిన నందం శ్రీలక్ష్మిను... సలాది ఆధ్వర్యంలో పార్టీ నాయకులు అభిమానులు దుశ్వాలను కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు..ఈ



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట, బీజేపీ నేత సలాది ఆధ్వర్యంలో పోనుగుపాటి, నందం, ఇళ్లకు చిరు సత్కారం చేసిన పార్టీ శ్రేణులుఅందరం కలిసిగట్టుగా నియోజకవర్గంలోపార్టీ బలోపేతం కోసం కృషి చేస్తాం. ఇటీవల నూతనంగా భారతీయ జనతా పార్టీలో నూతన కార్యవర్గంలో పదవుల అలంకరించిన కొత్తపేట నియోజకవర్గానికి చెందిన బీజేపీ నేతలను శుక్రవారం నాడు కొత్తపేటలో ఆ పార్టీ సీనియర్ రాజకీయ నేత సలాది రామకృష్ణ స్వగృహంలో ఘనంగా సన్మానించారు బీజేపీ ఎస్సి మోర్చా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. బీజేపీ పార్టీ రానున్న ఎన్నికల్లో.. అధికారం చేపట్టే విధంగా మనమంతా కలిసికట్టుగా పని చేయాలన్నారు ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి.జిల్లా అధ్యక్షులు యాళ్ల దొరబాబు నాయకత్వంలో పాత కొత్త కలయికతో నాయకులు అందరు పార్టీ బలోపేతమే లక్ష్యంగా 2024లో రాష్టంలో అధికారం దిశగా ముందుకు ప్రయాణించాలన్నారుఈ కార్యక్రమంలో సంపతి కనకేశ్వరరావు, గంగ్రోతువీర గోవిందరావు, నల్లా శ్రీరామ్ ప్రసాద్, గూడవల్లి రాంబాబు, మాదిరెడ్డి వెంకన్న, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## అవకాశవాద పార్టీలను ఓడించాలి.

**-బిజెపికి బిఆర్ఎస్ 'బి' టీమ్ గా పనిచేస్తుంది.**

**-అభివృద్ధి పేరుతో ఆర్థిక దోపిడి.**

**-సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య**



మణుగూరు అక్టోబర్ 20 విజయ తెలంగాణ: కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ అవకాశవాద పార్టీలను ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక శ్రామిక భవనంలో బొల్లం రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రజా సమస్యలను గాలికొదిలి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారమే పరమావధిగా పని చేస్తుందని అన్నారు. అధికారాన్ని నిలబెట్టుకోవడం కోసం బిఆర్ఎస్ పార్టీ బిజెపికి 'బి' టిమ్ గా పనిచేస్తుందన్నారు. కేంద్రంలో బిజెపికి రాష్ట్రంలో బిఆర్ఎస్ కి అధికారాలు చేజారకుండా ఉండేందుకే కేసీఆర్ అవకాశవాద రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఏజెన్సీలో పకృతి సంపద ను లూటీ చేస్తూ ఇసుక మాఫియా పేరుతో దోపిడీ జరుగుతుందన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని భూదందా సెటిల్మెంట్లుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. దళిత బంధు పథకం పారదర్శకత పాటించకుండా అధికార పార్టీ నాయకులు అమ్ముకున్నారని ఆరోపించారు. కోట్ల రూపాయల అభివృద్ధి పేరుతో ఆర్థిక దోపిడీ జరిగిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఆరంభ నూరత్వంగా మారాయన్నారు. అర్హులైన లబ్ధిదారులకు అందించడంలో అవినీతి జరిగిందన్నారు. గృహలక్ష్మి పథకం అమలు చేయడంలో అపహాస్యమైందన్నారు. అర్హులైన పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇల్లు అరకొరగా నిర్మించినప్పటికీ నివాసయోగ్యంగా లేవన్నారు. బిజెపి బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి కోడిశాల రాములు, సత్రపల్లి సాంబశివరావు, టీవీ ఎం వి ప్రసాద్, ఉపతల నరసింహారావు, నందం ఈశ్వరరావు, సుధాకర్, మడి నరసింహారావు, పిట్టల నాగమణి, రాజు, సత్యవతి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇజ్రాయెల్‌కు పూర్తి మద్దతు ప్రకటించిన బ్రిటన్ ప్రధాని

టెల్ అవివ్, అక్టోబర్ 20(ఆర్ఎన్ఎ): బ్రిటన్ ప్రధానమంత్రి రిషి సునాక్ గురువారం యుద్ధ ప్రభావిత ప్రాంతం ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్నారు. హమాస్‌తో పోరాడుతున్న ఇజ్రాయెల్‌కు తాము పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఇప్పుడూ, ఎప్పుడూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఈ దేశం పక్షాన నిలబడతామని పేర్కొన్నారు. రెండు రోజుల పర్యటన కోసం ఇజ్రాయెల్‌లో అడుగుపెట్టిన రిషి సునాక్‌కు.. ఆ దేశ అధ్యక్షుడు బెంజమిన్ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇరు దేశాల అగ్రనేతలు ఉమ్మడి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రిషి సునాక్ మీడియాతో మాట్లా డారు. హమాస్‌లా కాకుండా తమ పౌరులకు ఏ హానీ జరగకుండా ఇజ్రాయెల్ అన్ని జాగ్రత్తలు తీసు కుంటున్న విషయం తమకు తెలుసన్నారు. యుద్ధ ప్రాంతం నుంచి బ్రిటిష్ పౌరులను తరలించినం దుకు నెతన్యాహుకి ధన్యవాదాలు తెలిపారు. ఇజ్రాయెల్ పౌరులే కాక పాలస్తీనియన్లు కూడా హమాస్ బాధితులని తాము గుర్తించినట్లు పేర్కొన్నారు. మానవతా సహాయం కోసం సరిహద్దులను తెరిచినందుకు సంతోషంగా ఉందన్నారు. అన్నింటికంటే మించి ఇజ్రాయెల్ ప్రజలకు సంఘీభావాన్ని తెలియజేయడానికి ఇక్కడకు వచ్చినట్లు చెప్పారు. ఇజ్రాయెల్ మాటల్లో చెప్పలేని భయంకరమైన తీవ్రవాద చర్యను ఎదుర్కొంటుందని, యునైటెడ్ కింగ్‌డమ్, తాను ఆ దేశానికి అండగా ఉన్నామని భరోసా ఇస్తున్నట్లు తెలిపారు. కాగా పాలస్తీనా ఉగ్ర సంస్థ హమాస్ దాడులు, ఇజ్రాయెల్ ప్రతిదా డులతో మిడిల్ ఈస్ట్ అట్టుడుకుతోంది. మరింత ప్రాంతాలకు వ్యాపించకుండా యుద్ధం వెంటనే ఆపాలని ప్రపంచ నేతలు కోరుతున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇజ్రాయెల్‌లో పర్యటించారు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు, అధ్యక్షుడితో సమావేశమై యుద్ధ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. హమాస్‌కు వ్యతిరేకంగా చేస్తోన్న పోరులో ఇజ్రాయెల్‌కు అమెరికా మద్దతుగా నిలుస్తుందని చెప్పారు. యుద్ధం నేపథ్యంలో తర్వాత చేపట్టాల్సిన చర్యలపైనా చర్చించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఆ వెంటనే నేడు బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ యుద్ధ భూమిలో అడుగుపెట్టారు.




## జే యన్ టి యు యూనివర్సిటీ పరీక్షల విభాగంలో బతుకమ్మ సంబురాలు.




కూకట్ పల్లి (విజయ తెలంగాణ న్యూస్): తెలంగాణా పెద్ద పండగ బతుకమ్మ దసరా సందర్బంగా యూనివర్సిటీ లో పెద్ద ఎత్తున బతుకమ్మ సంబురాలకు సిద్ధం మైంది.జె యన్ టి యు యూనివర్సిటీ లో శుక్రవారం నాడు బతుకమ్మ సంబురాలు యూనివర్సిటీ పరీక్షలవిభాగాధిపతిడాక్టర్ కె.వెంకటేశ్వరరావు డాక్టర్ ఎ. అరుణ కుమారి, కంట్రోలర్ అఫ్ ఎగ్జామ్స్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. యూనివర్సిటీ క్యాంపస్ లోని ఇంజినిరిగ్ విద్యార్థులు మరియు యూనివర్సిటీ క్యాంపస్ లో గల ఫార్మసి, మేనేజ్మెట్ కోర్స్, బయో టెక్నాలజీ , సెంటర్ ఫర్ ఎన్వి రాన్ మెంట్, సెంటర్ ఫర్ వాటర్ రిచర్స్,సెంటర్ ఫర్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, సెంటర్ ఫర్ కెమికల్ సైన్స్ అండ్ టెక్నాలజీ, సెంటర్ ఫర్ న్యానో, మరియు వివిధ దేశాలనుండి యూనివర్సిటీ లో చదువు తున్న పీజీ, యు జి విద్యార్థులు, ఇంజనీరింగ్ అన్ని డిపార్ట్మెంట్ ల విద్యార్థులు ఇట్టి వేడుకలలో పాలొగొన్నారు.యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ కట్టా నర్సింహా రెడ్డి బతుకమ్మ సంబురాలు ప్రారంభం చేస్తూ తెలంగాణా ప్రజల పెద్ద పండుగ బతుకమ్మ పండుగ అరుగాలం కష్టం చేసిన శ్రమను రంగు రంగు పూల తో మహిళ లు బతుకమ్మ ను పేర్చి వివిధ రకాల పాటలు, కోలాటం, నృత్యం లు చేస్తూ ఎంతో ఆహ్లాద కరంగా ప్రతి పల్లె, ప్రతి మహిళా ఎంతో భక్తి శ్రద్ధ లో బతుకమ్మ వేడుకలు జరుపు కోవడం తెలంగాణా అనవాయితి, పెద్ద ఆచారంగా తెలంగాణా ప్రజల సంప్రదాయంగా తర తరాలుగా వస్తున్న పండగ కుటుంబం, ఊరు, ప్రజలు, పాడి పంట శ్రమచేసే వారికి ఆరోగ్యం, మంచి ఆలోచన ఎక్కడ కూడ ఎవ్వరికి ఎలాంటి ఇబ్బంది కష్టం కలుగ కూడ చూడాలి అని అమ్మ వారికి మొక్కలు చెల్లించి మళ్ళీ దసరా వరకు ఊరు అంతా సుఖం సంతోషషాలో ఉండాలి అని కోరుకుంటూ ప్రజలు చేసుకునే పెద్ద వేడుక బతుకమ్మ పండుగ అన్నారు వైస్ ఛాన్స్ లర్ కట్టా నర్సింహా రెడ్డి విద్యార్థులు చదువు తో పాటు మన జీవన విధానం లో భాగమైన మన సంప్రదాయం, మన ఆచారాలు,కట్టు బాట్లు, పండగలు, కట్టు బొట్టు, మంచి మాట, తప్పకుండా విద్యార్థి దశ లో నేర్చుకుని ఆచరణలో పెట్టాలి అన్నారు. వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్. కట్టా నరసింహ రెడ్డి, డాక్టర్ కె..వెంకటేశ్వరరావు ని, డాక్టర్ ఎ అరుణ కుమారిని, ఈ కార్యక్రమాన్ని నిర్వహించ నందుకు అభినందనలు తెలియచేసారు.

## న్యూస్‌క్లిక్ కేసులో ఢిల్లీ పోలీసులకు సుప్రీంకోర్టు నోటీసులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 20(ఆర్ఎన్ఎ): న్యూస్‌క్లిక్ కేసులో ఢిల్లీ పోలీసులకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థ, హెచ్.ఆర్ అధినేత అమిార్ చక్రవర్తిలను క్రూ రమైన చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం కింద అరెస్టు చేసి రిమాండ్ చేయడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు బి.ఆర్. గవాయ్, ప్రశాంత్ కుమా ర్ మిశ్రా ఢిల్లీ పోలీసులకు నోటిసులు జారీచేశారు. కేసు అక్టోబర్ 30న విచారణకు






రానుంది. మొదట, కోర్టు మూడు వారాలతర్వాతవిచారణ తేదీని ఇచ్చింది, కానీ సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ దసరా సెలవుల తర్వాత వెంటనే కేసును జాబితా చేయాలని కోర్టును కోరారు. అతని క్లయింట్, పుర్కాయస్థకు 70 ఏళ్లు పైబడిన వారని, చాలా రోజులు నుండి రిమాండ్ లో ఉన్నారని తెలిపడంతో విచారణ తేదీని 30కి మార్చారు. ఆగస్టు 17న నమోదైన ఎఫ్ఐఆర్‌ను పుర్కాయస్థ, చక్రవర్తిలను అరెస్టు చేసిన విషయం విదితమే.

## పిల్లలు పుట్టకుండా పురుషులకు ఇంజెక్షన్

న్యూఢిల్లీ, అక్టోబర్ 20(ఆర్ఎన్ఎ): పురుషులు వినియోగించేందుకు వీలుగా తొలిసారి అభివృద్ధి చేసిన సంతాన నిరోధక ఇంజెక్షన్‌పై క్లినికల్ ట్రయల్స్‌ను భారత వైద్య పరిశోధక మండలి (ఐసీఎంఆర్) విజయవంతంగా పూర్తిచేసింది. 'రివర్సిబుల్ ఇన్‌హిబిషన్ ఆఫ్ స్పెర్మ్ అండర్ గైడెన్స్ (ఆర్ఐఎస్‌యూజీ)'గా పిలిచే ఈ సూదిమందు సురక్షితమేనని తేల్చింది. గర్భనివారణలో అది 99.02 శాతం సమర్థంగా పనిచేస్తున్నట్లు నిర్ధారించింది. ఆర్ఐఎస్‌యూజీ



వినియోగంతో తీవ్రస్థాయి దుష్ప్రభావాలేమీ ఉండవని కూడా ఐసీఎంఆర్ స్పష్టం చేసింది. డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఇండియా (డీసీజీఐ) అనుమతితో.. 25-40 ఏళ్ల మధ్య వయసున్న 303 మంది ఆరోగ్యవంతులపై దిల్లీ, ఉధం పుర్, లుధియానా, జైపుర్, ఖరగ్‌పుర్‌లలో ఐసీఎంఆర్ ఈ ఇంజెక్షన్‌కు సంబంధించిన ఫేజ్-3 ట్రయ ల్స్ నిర్వహించింది. వారంతా కుటుంబ నియంత్రణ చికిత్స కోసం భార్యలతో కలిసి ఆసుపత్రులకు వచ్చినవారే. క్లినికల్ ట్రయల్స్‌లో భాగంగా ఐసీఎంఆర్ ఒక్కో పురుషుడికి 60 మిల్లీగ్రాముల ఆర్ఐ ఎస్‌యూజీని సూదిమందు రూపంలో అందించింది. వారిలో అజూస్పెర్మియా (వీర్యకణాల నియంత్రణ)ను సాధించడంలో ఆర్ఐఎస్‌యూజీ 97.3? సమర్థత కనబరిచింది. అదే సమయంలో గర్భ నివారణలో 99.02 శాతం సమర్థంగా పనిచేసింది

# సిక్కోలు వైసీపీకి నేతలు కావాలి

శ్రీకాకుళం, అక్టోబరు 20, ఆయన రెండుసార్లు ఎంపీ అయ్యారు. మూడో సారి విజయం సాధిస్తానంటు ధీమా వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ నుంచి గత ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలైన దువ్వాడ శ్రీనివాసును ఎమ్మెల్సీగా నియమించారు. అనంతరం పార్లమెంటు స్థానానికి ఆ పార్టీ నుంచి ఎవరు కూడా ఇన్చార్జిగా లేరు. కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి పార్టీలో ఉ న్నప్పటికీ ఆమెకు కూడా బాధ్యతలు అప్పగించలేదు రానున్న ఎన్నికల్లో పార్టీలో ఉన్న సీనియర్లను మంత్రి ధర్మాన ప్రసాదరావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణ దాసు , స్పీకర్ తమ్మినేని సీతారాం లో ఒకర్ని ఎంపీ అభ్యర్థిగా బరిలో దించాలని సీఎం జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు . వీరు ముగ్గురు కూడా ఆసక్తి చూపట్లేదని ఆపార్టీ నేతలు చెప్పుకుంటున్నారు. హేమాహేమీలు కూడ ఎంపీగా పార్టీనుంచి బరిలో దిగేందుకు సుముఖత లేకపోవడంతో ఎవర్ని బరిలో దించాలి అనే దానిపై వైసీపీ పెద్దలు చర్చలు జరుపుతున్నారు. రామ్మోహన్ నాయుడు వరుసగా రెండు పర్యాయల్లో విజయం సాధించిన ఈ స్థానాన్ని ఎలాగైనా రానున్న ఎన్నికల్లో దక్కించుకోవాలని సీఎం పట్టుదలతో ఉన్నారు. ఈసారి రామ్మోహన్ నాయుడు సామాజిక వర్గంనుంచి బరిలో దించాలని భావించిన వైసీపీ అధిష్టానం అందులో భాగంగా నే ధర్మాన సోదరులలో ఒకరిని బరిలో దించడం వలన ఢీ కొట్టగలమని వైసీపీ హైకమాండ్ భావిస్తున్నారు. అయినప్పటికీ ఆ సోదరులు ముందుకు రాకపోవడంతో ఏం చేయాలనే దానిపై తర్జన భజన పడుతున్నారట. ధర్మాన కృష్ణ దాస్ కుమారుడు డాక్టర్ కృష్ణ చైతన్యను ఎంపీ గాబరిలో దించాలని ఒక ఆలోచన వచ్చిన రామ్మోహన్ నాయుడుపై ఎదుర్కోవడం వారికి సత్తాచాలదని భావిస్తున్నారట. అంతేకాకుండా నరసన్నపేట సెగ్మెంటులోనే ఇటీవల కుటుంబంపై పెరిగిన అసంతృప్తితో దిగాలు చెందుతుండగా ఈ ఎంపీ మాకు వద్దు అంటు సీఎంకు చెప్పేశారట. సీతారాం , కృష్ణ దాస్, ప్రసాదరావు వారి పిల్లలకు అసెంబ్లీ స్థానాన్ని కట్టబెడితే అప్పుడు ఎంపీగా వెళ్ళేందుకు ఇష్టపడుతున్నట్టు ఓ ప్రతిపాదనలు సీఎం ముందు ఉంచారన్నట్టు సమాచారం . దీనికి హైకమాండ్ నుంచి గ్రీన్ సిగ్నల్ రాలేదు. అందుచేతనే ఇప్పటివరకు వైసీపీ తరఫున ఎంపీ అభ్యర్థి ఎవరనేది నిర్ణయించుకోలేక పార్లమెంట్ ఇన్చార్జి బాధ్యతలను ఎవరికి కూడా కట్టబట్లేదు. అధికారంలో ఉండి ఎవర్ని కూడా ఇన్చార్జిగా నియమించకపోవడం పట్ల పార్టీ శ్రేణులే అసంతృప్తి చెందుతున్నారు. ఇటివలే శ్రీకాకుళం నగరం లో గల డాక్టర్ దానేటి శ్రీధర్ బరిలో ఉండాలని భావిస్తున్నా నేతలేవరు ఆయన పేరును ప్రతిపాదించకపోవడంతో వెనుకముందు అవుతున్నారట. ఎంపీ రామ్మోహన్ నాయుడు పైన దీటైన అభ్యర్థి జిల్లాలో ఎవరు లేరని యువతతో పాటు రాజకీయ విశ్లేషీకుల నుంచి గుసగుసలు వినిపిస్తున్నాయి. అయినా ఎవర్నో ఒకర్ని బాధ్యతలు అప్పగించడం వలన పార్టీ నుంచి ఒకరున్నారని చెప్పుకోవచ్చని వైసీపీ శ్రేణులు భావిస్తున్నప్పటికీ ఆ స్థాయిలో లేరని అధికార పార్టీ నేతలు తలలుపట్టుకున్నారట. ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో వెలమ, కాళింగ సామాజికవ ర్గం ఒకరికి ఇన్చార్జి బాధ్యతలు అప్పజెప్పాల్సిన పార్టీ శ్రేణులనుంచి ప్రతిపాదనలు ఉన్నాయి. అంతా తానై వ్యవహారిస్తు జిల్లాలోనే కాకుండ రాష్ట్రంలో పీకే టీం సర్వే , చెప్పిందే వేదాంతమంటున్న తరుణంలో మరి నియోజకవర్గంలో ఇన్ చార్జ లేకపోవడం వలన జరిగే నష్టాలపై ఎందుకు భర్తీ చేయలేకపోతున్నారో మరి...

# దుర్గ గుడిలో అడ్డదారి దర్శనాలకు అడ్డుకట్ట

## ఆర్ధరాత్రినుంచి ఆలయ ప్రాంగణంలో కలెక్టర్

విజయవాడ,సామాన్య భక్తులకు త్వరిత గతిన దర్శనం కల్పించేలా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఇందులో భాగంగా గురువారం రాత్రి ఆయన ఆలయానికి చేరుకున్నారు. కొండ కిందిభాగం నుంచి క్యూ లైన్ లో ఉన్న భక్తుల సమస్యలను తెలుసుకుంటూ, పరిష్కారం కోసం అక్కడే ఉన్న అధికారులను సమాయత్తం చేస్తూ కొండపైకి చేరారు. అనంతరం ఆయన అడ్డదారిలో దర్శనంచేసుకునేందుకు ప్రయత్నిస్తున్న కొంతమందిని నియంత్రించారు. అంతటితో ఆగకుండా అటువంటి అవకాశాలు ఉన్న మార్గాలు ఏవైతే ఉ న్నాయో ఆ మార్గాలకు సిబ్బందితో తాళాలు వేయించారు. ఆ తాళాలుమొత్తం తన గుప్పిట్లో పెట్టుకున్నారు. ప్రొటోకాల్ ఉన్న వివిఐపి లకు విఐపి క్యూలైన్ ద్వారా మాత్రమే దర్శనం చేసుకునేలా అక్కడ ఉన్న సిబ్బందిని కఠినంగా ఆదేశించారు. దర్శనాల విషయంలో స్వార్థంతోఎవరైనా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. దేవాలయం లోపల భాగంలో కూడా అన్ని ద్వారాలు దగ్గరుండి మూసేయించారు. అర్ధరాత్రి రెండు గంటలకు దర్శనాలు ప్రారంభం కాగానే ఆయనక్యూలైన్లు పరిశీలించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించి భక్తుల రద్దీని క్రమ పద్ధతిలో నియంత్రించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వివిధ రూపాలలో సేవలుఅందిస్తున్న స్వచ్ఛంద కార్యకర్తల ప్రతినిధులతో మాట్లాడి భక్తుల ఇబ్బందులను తక్షణమే ఉన్నత అధికారులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. సామాన్య భక్తులకు సులభతరమైన దర్శన భాగ్యంకల్పించేందుకు ఆయన నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలిస్తున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలిగినా తక్షణమే స్పందించేందుకు వినాయకుడి గుడి సమీపంనుంచి కొండపై వరకు నిర్ణయాధికారం కలిగిన సబ్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లతో సహా పోలీసు, రెవెన్యూ, అధికారులను సమన్వయం చేస్తూ అలుపెరుగని సైనికునిలా కలియ తిరుగుతూ సూచనలుఅందించారు తెల్లవారుజామున అమ్మవారి ప్రధాన ఆలయం వద్ద ఇ ఒ రామ రావు తో కలసి కలెక్టర్ ఎస్. డిల్లీరావు దీపారాధన చేసి సరస్వతి దేవికి పూజలు చేశారు. జిల్లాలో ప్రతి ఒక్కరు విద్యా బుద్ధులుజ్ఞానం, విజ్ఞానాన్ని ప్రసాదించే లా అనుగ్రహించాలని జగన్మాతను వేడుకున్నట్లు కలెక్టర్ డిల్లీ రావు తెలిపారు.

# రోడ్డు కోసం... వినూత్న నిరసన

విజయనగరం, అక్టోబరు 20, అల్లూరి సీతరామరాజు జిల్లా, అనంతగిరి మండలంలో తమ హక్కుల కోసం గిరిజనలు నిరసన బాట పట్టారు. తమ గ్రామాలకు రోడ్డు సదుపాయం కల్పించాలంటూ డిమాండ్ చేశారు. గిరిజన గ్రామాలైన బల్లగరువు నుంచి దాయెర్తి, మద్రబు గ్రామాలకు రోడ్డు పనులు మొదలు పెట్టాలని కోరుతూ 5 కిలోమీటర్లు గుర్రాలు, డోలీలతో పాదయాత్రగా వెళ్లి నిరసన తెలిపారు. కరకవలస నుంచి నిరసన ప్రారంభించి రాచకిలం, గుర్రాల బైలు, పీచు మామిడి, కోటగరువు, గుమ్మంతి, దాయిర్తి మీదుగా మద్రబ్ వరకు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా గిరిజనులు మాట్లాడుతూ.. తమ సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కలెక్టర్ గిరిజన గ్రామాలను సందర్శించాలన్నారు. అనంతగిరి మండల కేంద్రానికి 120 కిలోమీటర్ల దూరంలో ఉన్న పినకోట, పెద్దకోట, జీనపాడు పంచాయతీలు పరిధిలో మద్రేవు, తునిసీబు, దాయర్తి, గుర్రాలు బైలు, గుమ్మంతి, పీచు మామిడి, కరకవలస, రాచకలం, రెడ్డిపాడు, కోటగరవు గ్రామాలు ఉన్నాయి. ఇందులో 2000కిపైగా ఆదివాసి గిరిజనులు నివసిస్తున్నారు. వారు ఓట్లు వేయాలంటే 30 కిలోమీటర్లు వెళ్లాల్సిందే. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లాలంటే 10 కిలోమీటర్ల కిలోమీటర్లు డోలి మోతలు తప్పవు.ఏడాది డోలి మోసుకుంటూ రోడ్డు మార్గానికి తీసుకువెళ్తే, ఆలస్యం అవ్వడంతో దేవరపల్లి హాస్పిటల్లో ఇద్దరు, కేజీహెచ్లో ముగ్గురు గురిజనులు మరణించారు. రోడ్డు లేకపోవడంతో రేషన్ బియ్యం తీసుకోవాలంటే 30 కిలోమీటర్లు నడవాల్సిందే. గ్రామ సచివాలయం వెళ్లాలంటే 30 కిలోమీటర్లు ప్రయాణించాలి. బ్యాంకు సేవలకు సైతం 30 కిలోమీటర్లు వెళ్లవలసిన పరిస్థితి ఉంది. వీటిలో 15 కిలోమీటర్లను గిరిజనులు గుర్రాలపైనే ప్రయాణిస్తారు. ఆరు గ్రామాల్లో స్కూళ్లు ఉన్నాయి. ఆరు గ్రామాల్లో అంగన్వాడీ సెంటర్లు ఉన్నాయి. జగనన్న ఇల్లు కట్టుకోవాలంటే 30 కిలోమీటర్ల నుంచి గుర్రాల మీద ఇసుక తోలుకోవాల్సిన పరిస్థితి ఉంది. ఆయా గ్రామాలకు 2017-18 సంవత్సరంలో ఉపాధి హామీ పథకం ద్వారా కోటి రూపాయలు రోడ్డు నిర్మాణానికి మంజూరు చేశారు. ఫారెస్ట్ అనుమతులు కూడా ఉన్నాయి. 20 లక్షలు ఖర్చుపెట్టి రోడ్డు ఫార్మేషన్ ఏర్పాటు చేశారు. 2022 మార్చి 2న ఉమ్మడి జిల్లా కలెక్టర్ అక్కడి గ్రామాలను సందర్శించి ఉపాధి హామీ పథకం ద్వారా రూ.1.40 కోట్లు నిధులు మంజూరు చేశారు. అలాగే పీవీటీజీ గిరిజనులకు జీసీసీ డిపో, అంగన్వాడీ కేంద్రం, మంచి నీరు కోసం 70 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారు. రోడ్డు నిర్మాణం చేయడానికి, మెటీరియల్ రావడానికి తాత్కాలిక నిర్మాణాలు సైతం జరిగాయిస్థానిక ఎంపీపీ, జెడ్పీటీసీ దాయార్థి గ్రామానికి వచ్చి కొబ్బరికాయ కొట్టి రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు. అయితే నేటికీ రెండు సంవత్సరాలు అవుతున్నా, రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించలేదని ఖుఉ ఆదివాసి గిరిజన సంఘం ఆరోపించింది. సమస్య పరిష్కారానికి ఈనెలాఖరులో గుర్రాలు, డోలీలతో కలెక్టరేట్ వద్ద ఆందోళన చేయాలని నిర్ణయించినట్లు గిరిజన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల సంఘం 5వ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా గౌరవాధ్యక్షుడు గోవిందరావు, మద్రాబు కొండతాంబిలి నర్సింగరావు, పీవీటీజీ ఆదివాసీ గిరిజన సంఘం కన్వీనర్ సుధాకర్, రాచకిలం గ్రామాన చెందిన గేమ్మల జన్మరాజు, కరకవలస గ్రామానికి చెందిన కొర్ర సుబ్బారావు, గుమ్మంతి గ్రామానికి చెందిన కొర్ర జమ్ములు, ఆదివాసి మహిళలు పాల్గొన్నారు.

# జనసేనలో వైసీపీ కోవర్టులు

ఏలూరు, అక్టోబరు 20, ఏపీలో ఎన్నికల వేడి మె?దలైంది. వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా పోటీ చేయాలనుకునే ఆశావాహులు తమతమ ఏర్పాట్లలో బిజీబిజీగా గడుపుతున్నారు. వీరిలో కొందరి తీరు విచిత్రంగా ఉంది. తొలుత వైసీపీలోకి టచ్లోకి వెళ్లడం... ఆ పార్టీ ముఖ్య నేతలతో చెట్టాపట్టాలేసుకుని తిరిగి చివరకు టికెట్ రాదని తెలియడంతో వారంతా ఇతర పార్టీలలోకి జంప్ అవుతున్నారు. వైసీపీలో టికెట్ ఆశించి భంగపడ్డవారు టీడీపీలోకి వెళ్లాలంటే అక్కడే టికెట్లలొల్లి ఎక్కువగా ఉంది. సో మిగిలిన ఏకైక ఆప్షన్ జనసేన. సో వీరందరి చూపు జనసేనపై పడింది. జనసేనలో టికెట్ కోసం నానా పాట్లు పడుతున్నారు. అయితే వీరిలో కొందరు వైసీపీ కోవర్టులు సైతం ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. వైసీపీ నుంచి టికెట్ హామీ లభించిని ఆశావాహులను తెలివిగా జనసేనలోకి పంపించి తెరవెనుక చక్రం తిప్పుతున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి వారిపట్ల పవన్ కల్యాణ్ అలర్ట్గా ఉ ఒడాలని రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు. వీరంతా టికెట్ వచ్చే వరకు ఒకలా ఉంటారని టికెట్ రాకపోతే పోలింగ్కు ముందు రోజు పార్టీకి గుడ్ బై చెప్పి పార్టీపై బురదజల్లి భారీ డ్యామేజ్ చేస్తారని సూచిస్తున్నారు. ప్రజారాజ్యం పార్టీలో కూడా ఇలాంటిదే జరిగిందని.. ఆ విషయాన్ని ఒకసారి పవన్ కల్యాణ్ గుర్తుకు తెచ్చుకుని జరభద్రంగా ఉండాలని లేకపోతే బొక్కబోర్లాపడక తప్పదని హెచ్చరిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్లో ఎన్నికలు సమీపించే కొద్దీ రాజకీయ సమీకరణాలు రోజురోజుకు మారిపోతున్నాయి. ఏ పార్టీలో ఎవ్వరు ఎప్పుడు ఉంటారో కూడా తెలియని పరిస్థితి. మరికొన్ని నెలల్లో ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణలో ఆల్ రెడీ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. దీంతో టికెట్ల కోసం నేతలు గోడలు దూకుతున్నారు. ఈ పరిణామాలను ఏపీలోని ఆశావాహులు సైతం ఆసక్తిగా పరిశీలిస్తున్నారు. ఏపీ రాజకీయాలు చాలా డిఫరెంట్గా ఉంటాయి. ఎన్నికల్లో పోటీ చేయాలంటే అర్థబలం, అంగబలం తప్పనిసరి. ఇటీవల కాలంలో ఆర్థికంగా ఉన్న స్థితిమంతులు రాజకీయాల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. తొలి ప్రయత్నాల్లో భాగంగా అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో బెర్త్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. పార్టీలోకి చేరకుండానే ముఖ్య నాయకుల ద్వారా లాబీయింగ్ చేస్తున్నారు. ఫలించిన వారు వైసీపీలో చేరడం ఫలించని వాళ్లు అంటే టికెట్ రాదని నిర్ధారించుకున్న వారు పక్కపార్టీలవైపు చూస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో పోటీ చేయాలని.. రాజకీయాల్లో తమ సత్తా చాటాలని బలంగా ఆశపడుతున్న వారు ఇతర పార్టీలవైపు చూస్తున్నారు. కొందరు టీడీపీలోకి టచ్లోకి వెళ్తే అత్యధిక శాతం మంది జనసేనవైపు చూస్తున్నట్లు తెలుస్తోంది. జనసేన పార్టీలోకి చేరనప్పటికీ పార్టీ జిల్లా అధ్యక్షులు, పీఏసీ చైర్మన్, పీఏసీ సభ్యులు, రాష్ట్రకార్యదర్శులతో పైరవీలు చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతుంది.ఒక పార్టీలో టికెట్ ఆశించడం రాకపోతే వేరే పార్టీలోకి జంప్ అవ్వడం సర్వసాధారణం. అయితే ఉభయగోదావరి జిల్లా రాజకీయం అందుకు భిన్నంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు వైసీపీకి రహస్యంగా టచ్లో ఉన్న కొందరు నేతలు అక్కడ భంగపడటంతో జనసేనలో చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. వైసీపీ నాయకులు వీరి వెనుక ఉండి రాజకీయం నడిపిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ జనసేనలో టికెట్ లభిస్తే గెలుపొందేందుకు అన్ని వనరులు సమకూరుస్తామని హామీ ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యేగా గెలుపొందితే... ఆ తర్వాత వైసీపీలోని ముఖ్య నేతల వ్యాపార లావాదేవీలకు, మాఫియాలకు అడ్డురాకూడదని హామీ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇలా ఇప్పటికే ముద్రపడిన కొందరు జనసేనలో టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ వీరు వైసీపీ కోవర్టులు అని తెలిసినా.. టికెట్ లభించకపోయినా ప్రెస్మీట్ పెట్టి.. సోషల్ మీడియా వేదికగా జనసేనను బద్నాం చేయాలని కుట్రలు చేస్తున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది.ఇదిలా ఉంటే జనసేన పార్టీకోసం మె?దటి నుంచి అనేకమంది కష్టపడుతున్నారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించారు. జనసేన పార్టీని నియోజకవర్గంలో బలోపేతం చేసి తీరా టికెట్ వస్తుందని ఆశించే సమయానికి ఇలా కొత్త నాయకులు తెరపైకి రావడం వారిలో ఆందోళనకు కారణమవుతుంది. ఎన్నికలకు ఐదు నెలల ముందు కొత్త నేతలు అంతా ఎంట్రీ ఇచ్చి డబ్బు వెదజల్లి నానా హంగామా చేస్తున్నారని పార్టీ నిజమైన నాయకులు ఆరోపిస్తున్నారు. వీరి వల్ల పార్టీలో గ్రూపు రాజకీయాలు ఏర్పడటంతోపాటు.. పార్టీకి ఇబ్బందికర పరిస్థితులు తలెపెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పార్టీకోసం సర్వం ధారబోశామని అంటున్నారు. తమకు టికెట్ వస్తుందని ఆశపడుతున్న తరుణంలో కోవర్టుల ఎంట్రీ తమ టికెట్కు భంగం వాటిల్లుతుందని వారు వాపోతున్నారు. జనసేన పార్టీ హైకమాండ్ ఇలాంటి వారి పట్ల ఆచితూచి వ్యవహరించాలని... అలాగే పార్టీకోసం మెదటి నుంచి కష్టపడిన వారికి టికెట్ల కేటాయింపులో ప్రాధాన్యం కల్పించాలని కోరుతున్నారు. లేకపోతే పార్టీకి మరింత ముప్పుతప్పదని హెచ్చరిస్తున్నారు.

# వెలిగొండతోనే సమస్యలకు చెక్

అనంతపురం,అక్టోబరు20(: నిత్యం కారువు కాటకాలతో బీళ్లుగా ఉన్న ఈ ప్రాంతం వెలిగొండ ప్రాజెక్టుతోనే సస్యశ్యామలమవుతుందని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మొట్ట మొదటిగా వెలుగొండప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు. ఇసుక కొరత సృష్టించి భవన కార్మికులకు పొట్ట కొట్టారని, చంద్రన్న ప్రమాదబీమా, సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ తదితర పండుగ కానుకలు రద్దు చేశారన్నారు. నిరుద్యోగ భృతి నిలిపివేశారన్నారు. విద్యార్థులకు విదేశీ విద్య, ఫీజు రియంబర్స్మెంట్ కోతలు పెట్టారని, రైతులకు డ్రిప్ సౌకర్యం, పంట నష్టపరిహారం కూడా ఇవ్వలేద న్నారు. మహిళలకు ప్రాధాన్యతఇస్తూ, ఏడాదికి మూడు సిలెండర్లు, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.15,00 0లువంటి ప్రజాకర్షక మేనిఫెస్టోను టీడీపీ ప్రకటించిందన్నారు. టీడీపీకి వస్తున్న అక్రమ కేసులు పెట్టారన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే ప్రజలందరికీ మేలు జరుగుతుందని టీడీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చంద్రబాబుకు కోర్టులో న్యాయం జరగాలని కేసులు తొలగిపోవాలని పలు ప్రాంతాల్లో పూజలు చేశారు.

# కాత్యాయని అలంకరణ లో సరస్వతి అమ్మవారు

నిర్మల్ బాసర లో శారదీయ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజైన నేడు కాత్యాయని అలంకరణ లో సరస్వతి అమ్మవారు భక్తులకు దర్శన మిచ్చారు. అమ్మవారి జన్మ నక్షత్రం మూల నక్షత్రం సందర్భంగా భక్తుల రద్దీ పెరిగింది. చిన్నారుల అక్షరాభ్యాస పూజల కోసం భక్తులు అర్ధరాత్రి నుండే క్యూలైన్ లలో వేచివున్నారు.

# భక్తులతో పోటెత్తిన ఇంద్రకీలాద్రి


విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సరస్వతీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. శుక్రవారం తెల్లవారుజామునుంచే భక్తులు ఇంద్రకీలాద్రిపై పోటెత్తారు. మూలా నక్షత్రం సందర్భంగా తెల్లవారుజామున రెండు గంటల నుండి అమ్మవారిని దర్శించుకోవడానికి క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. నేడు అమ్మవారు భక్తులకు సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. అంచనాలకు మించి భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయానికి తరలివచ్చారని అధికారులు పేర్కొంటున్నారు.మరోవైపు, పోలీసులకు, దుర్గ గుడి సిబ్బందికి వాగ్వాదం నెలకొంది.

# ఎవరికి మైలేజీ... ఎవరికి డామేజీ

రాజమండ్రి, అక్టోబరు 20, లుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నలభై రోజులుగా జైల్లో ఉన్నారు. క్వాష్ పిటిషన్ తీర్పు ఎలా వస్తుందో తెలియదు. అనుకూలంగా వస్తే ఆయన వెంటనే బయటకు వస్తారు. వ్యతిరేకంగా వస్తే.. మళ్లీ బెయిల్ పిటిషన్లు వేసుకుని పోరాడాలి. ప్రస్తుత పరిస్థితి చూస్తే దేనికైనా సుప్రీంకోర్టు వరకూ ప్రయత్నించాల్సి ఉంటుందని రాజకీయవర్గాలు చెబుతున్నాయి. క్వాష్ పిటిషన్ వ్యతిరేకంగా వస్తే చంద్రబాబు బయటకు రావడానికి మరింత సమయం పడుతుంది. ఈ నలభై రోజులుగా టీడీపీ చంద్రబాబు అరెస్టులు, కేసుల వ్యవహారాలతోనే సమయం గడిపేసింది. లోకేష్ కూడా ఎక్కువగా ఢిల్లీలోనే కాలం గడిపారు. కానీ చంద్రబాబు అరెస్టు ముందు వరకూ ఏపీలో ఎటు చూసినా టీడీపీ కనిపించేది. విస్తృతంగా నేతలు పర్యటించేవారు. ఇప్పుడు కూడా టీడీపీ నేతలు విస్తృతంగా కార్యక్రమాలు చేపడుతున్నారు కానీ భిన్నమైన కారణంతో చంద్రబాబు అరెస్టుకు ముందు తెలుగుదేశం పార్టీ విస్తృత కార్యాచరణ ప్రకటించుకుంది. దసరాకు మేనిఫెస్టో విడుదల చేయడానికి ఏర్పాట్లు చేసుకున్నారు. ఇప్పటికే గ్యారంటీ హామీలను కూడా ప్రకటించారు. అయితే కర్నూలులోల చంద్రబాబ ును రాజకీయ పర్యటనలో ఉన్నప్పుడే అరెస్టు చేశారు. ఎన్నికలకు ఆరేడు నెలల ముందే ఏపీలో ఎటు వైపు చూసినా తెలుగుదేశం పార్టీ జెండాలు కనిపించేలా ప్రచార ప్రణాళికను చంద్రబాబు ప్లాన్ చేసుకుని అమలు చేస్తున్నారు. మినీ మేనిపెస్టోను ప్రకటించి.. పార్టీ నేతలం దర్నీ ఇంటింటికి పంపారు. అయితే ఇది ఆరంభమేనని.. ముందు ముందు అసలు ప్రచార భేరీ ఉందని చెబుతున్నారు. వచ్చే ఎనిమిది నెలల పాటు టీడీపీ క్యాడర్ అంతా.. ఓటర్లను అంటిపెట్టుకుని ఉండేలా కార్యక్రమాలను ఖరారు చేసి.. నిర్వహణ కోసం ప్రత్యేక వ్యవస్థనూ ఏర్పాటు చేసుకున్నారు. బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ , ఇదేం ఖర్మ రాష్ట్రానికి అంటూ.. . ఒక దాని తర్వాత ఒకటి కాకుండా.. ఒకటి కొనసాగుతూండాగనే మరో ప్రచార కార్యక్రమం ప్లాన్ చేసుకున్నారు. అయితే చంద్రబాబును అరెస్టు చేయడంతో అన్ని ఆగిపోయాయి. తెలుగుదేశం పార్టీ అధినేతను జైల్లో పెట్టడం ద్వారా విస్తృతంగా ప్రజల్లోకి వెళ్తున్న విపక్ష నేతలను కట్టడి చేయడంలో ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి సక్సెస్ అయ్యారన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఆ తర్వాతా పవన్ కల్యాణ్ కూడా కృష్ణా జిల్లాలో మాత్రమే యాత్ర నిర్వహించారు. లోకేష్ పాదయాత్ర ఊహించని విధంగా సక్సెస్ అయిందని టీడీపీ నేతలు అనుకుంటున్నారు. మొదట్లో పాదయాత్రలో జనాలు లేరని.. లోకేష్ పాదయాత్ర చేయలేరని వైఎస్ఆర్సీపీ సోషల్ మీడియా ఎటాక్ చేసినా.. పోలీసులు అనేక రకాల ఇబ్బందులు పెట్టినా పాదయాత్ర కొనసాగించారు. చంద్రబాబు అరెస్టు తర్వాత లోకేష్ పాదయాత్ర ఆపేశారు. మధ్యలో ఓ సారి ప్రారంభించడానికి సన్నాహాలు చేశారు కానీ.. న్యాయపోరాటం కోసం ఆపక తప్పలేదు. నారా లోకేష్ చంద్రబాబు విషయంలో న్యాయపోరాటం కోసం పాదయాత్ర నిలిపివేశారు. అయితే తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలు ఎక్కడా తగ్గలేదని టీడీపీ నేతలు గుర్తు చేస్తున్నరు. ప్రతి నియోజకవర్గంలో టీడీపీ గతం కంటే ఎక్కువగా ఇప్పుడే పోరాటం చేస్తోందని గుర్తు చేస్తున్నారు. ఏదైనా ప్రభుత్వంపై పోరాటమేనని గుర్తు చేస్తున్నారు. ఇ?లాంటి అరెస్టుల ద్వారా వచ్చే ఇంపాక్ట్ వేరే ఉంటుందని టీడీపీ నేతలు అంటున్నారు. చంద్రబాబును అరెస్టు చేయడం ద్వారా టీడీపీకి మేలు చేశారని.. రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. గత ఎన్నికల్లో ఓటమి.. ఆ తర్వాత ప్రభుత్వ వేధింపుల కారణంగా క్యాడర్,లీడర్ చాలా వరకూ సైలెంట్ గా ఉండిపోయారు.

# పవన్ లెక్కేంటీ...

విజయవాడ, అక్టోబరు 20, పొత్తుల ప్రకటన తర్వాత పవన్ కృష్ణా జిల్లాలో నాలుగో విడత వారాహి యాత్ర చేపట్టారు. గతంతో పోల్చుకుంటే ఈసారి జోష్ కూసింత తక్కువగా ఉందనే చర్చ జరుగుతోంది. పైగా ఎన్డీఏ నుంచి వచ్చేశానని ఓసారి.. అదేం లేదు.. నేనెక్కడికి వెళ్లలేదని మరోసారి పవన్ చెప్పారు. ఇదే సందర్భంలో ప్రెస్మీట్లో ఇంకొన్ని కీలక కామెంట్లూ చేశారు. వాస్తవానికి పొత్తును ఢిల్లీలో ప్రకటిద్దామని భావించానని.. అగ్ర నేతలు బిజీగా ఉండడంతో వారికి చెప్పకుండానే చేయాల్సి వచ్చిందంటూ దాదాపు బీజేపీ అధినాయకత్వానికి వివరణ ఇచ్చుకున్నట్టుగా చెప్పారాయన. ఈ క్రమంలో ఢిల్లీ ఎప్పుడు వెళ్తారు..? అడిగిన వెంటనే ఢిల్లీ పెద్దలు అప్పాయింట్మెంట్ ఇచ్చేస్తారా? కలవడానికి కమలం పెద్దలు సుముఖంగా ఉ న్నారా లాంటి చర్చలు బయలుదేరాయి. పొత్తులో ఉన్న తమకు మాట మాత్రంగానైనా చెప్పలేదనే ఆగ్రహం బీజేపీ స్థానిక నేతల్లోనే కాకుండా.. ఢిల్లీ లోటస్ లీడర్లకు ఉన్నట్టుగానే కనిపిస్తోంది.పవన్ అనూహ్య ప్రకటన తర్వాత ఇక బీజేపీతో కటీఫేనా..? అనే రీతిలో విశ్లేషణలు కూడా వచ్చేశాయి. వీటన్నింటికి జవాబు చెబుతున్న విధంగా.. పవన్ తన ప్రెస్ మీట్లో వివరిం



చారు. ముందే చెప్పాల్సింది. కానీ.. చెప్పలేక పోయాం. ఇప్పుడు చెబుతాం..అంటూ దీర్ఘాలు తీస్తున్నారాయన. తాను ఎన్డీఏలో ఉన్నానో.. లేనోననే విషయాన్ని చెప్పాల్సింది ఆయనేనని ఏపీ బీజేపీ నేతలు చేసిన కామెంట్స్పైనా? సూటిగా స్పందించడానికి తటపటాయించారు పవన్. దీన్ని బట్టి.. పైకి కన్పిస్తున్న విధంగా పవన్ బీజేపీతో తెగదెంపులు చేసుకోవడానికి జనసేనాని అంతగా సుముఖంగా లేరనే వాదన బలంగా వినిపిస్తోంది. అప్పుడున్న పరిస్థితిని బట్టి.. ఏదో ప్రకటించేశారు కానీ.. ఆ తర్వాత తత్వం బోధపడి ఉ ంటుందనే చర్చ ఇప్పుడు జరుగుతోంది. ఈ క్రమంలో ఆయన ఢిల్లీ టూర్పై ఉత్కంఠ నెలకొంది. పవన్కళ్యాణ్ ఇప్పటికే బీజేపీ ఢిల్లీ పెద్దల అప్పాయింట్మెంట్ అడిగినట్టు సమాచారం. అయితే వాళ్ళు సుముఖంగా ఉన్నారా? లేదా అన్నది మిలియన్ డాలర్ క్వశ్చన్వైసీపీ వ్యతిరేక ఓటు చీలకూడదన్న పవన్ థియరీ ప్రకారం ఏపీలో నడుచుకోవడానికి బీజేపీ ముందుకు వస్తుందా..? పవన్ బీజేపీని అన్న అనుమానాలు అందరి మెదళ్లను తొలిచేస్తున్నాయి.

## ప్రతి కుటుంబానికి పరిపూర్ణ ఆరోగ్య భద్రత డాక్టర్ అంకి రెడ్డి హెల్త్ ఆఫీసర్



--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 20:-జగనన్న ఆరోగ్యసురక్షతో ప్రతి కుటుంబానికి పరిపూర్ణ ఆరోగ్య భద్రత లభిస్తుందని డాక్టర్ అంకి రెడ్డి అన్నారు . హరిజన వాడ హెల్త్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకి రెడ్డి పరిశీలించారు . తొలుత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ స్పాట్ రిజిస్ట్రేషన్, కేస్ షీట్ కౌంటర్, ల్యాబ్ టెస్టింగ్ కౌంటర్, మందులు పంపిణీ కౌంటర్లను పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పేదల ఆరోగ్యానికి భద్రత కల్పించి సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజలకు ఆనందం అందించాలనే గొప్ప సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారన్నారు . ప్రతి కుటుంబంలో కూడా ఆనందం నింపడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు.. సురక్ష కార్యక్రమంలో కుటుంబ సభ్యులకు అవసరమైన ఏడు రకాల వైద్య పరీక్షలు చేసి, వారి ఆరోగ్య సమస్యలను ముందు గానే గుర్తించి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా వైద్య సేవలు, మందులు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మాన్ని పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి . పలువురు డాక్టర్లు. సచివాలయ హెల్త్ సెక్రటరీలు సూర్య నారాయణమ్మ. పద్మావతి. ఆశా వర్కర్ల. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## టిటిడి పాలకమండలి తీసుకున్న నిర్ణయం పై విశ్వ హిందూ పరిషత్ వారు శనివారం నిరసన

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 20:-కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి× కి భక్తులు మిక్కిలి భక్తిశ్రద్ధలతో సమర్పించుకునే ముడుపు, హుండి మరియు కానుకల లాంటి నిధుల నుండి ఒక పర్సెంట్ (1% అంటే సుమారు సంవత్సరానికి 200 కోట్ల పై మాటే) మొత్తాన్ని తిరుపతి నగరపాలక సంస్థకు కేటాయిస్తూ టీటీడీ పాలకమండలి తీసుకున్న నిర్ణయంపై వ్యతిరేకిస్తూ విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో 21 అక్టోబర్ శనివారం నాడు నిరసన వ్యక్తం చేసి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారికి స్థానిక జిల్లా కలెక్టర్ గారి ద్వారా వినతి పత్రం అందజేయడం జరుగుతుందని విశ్వ హిందూ పరిషత్ వారు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా కోరారు. భారతమాత దేవాలయం , టెక్కె, నుండి ఉదయం 9:30 గంటలకు నిరసనగా బయలుదేరి కలెక్టర్ కార్యాలయం చేరుకుంటుందని తెలిపారు .

## శ్రీ ధనలక్ష్మీ అవతారంలో మంచాలమ్మ దేవి



మంత్రాలయం, అక్టోబర్ 20,(విభారే న్యూస్) : పవిత్ర ఆధ్యాత్మిక క్షేత్రం మంత్రాలయంలో శరన్నవరాత్రులు నందర్భంగా, గ్రామ దేవత శ్రీ మంచాలమ్మ దేవి శుక్రవారం శ్రీ ధనలక్ష్మీ అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారిని రూ. 50, 20,10 ల నోట్ల తో అలంకరించారు. పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు శ్రీ ధనలక్ష్మీ అవతారంలో ఉన్న మంచాలమ్మకు విశేష పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్నికి విశేష అభిషేకాలు చేశారు. సంస్థాన పూజల్లో భాగంగా, శ్రీ మూల రఘుపతికి ప్రత్యేక పూజలు చేసి దూప దీప నైవేద్యాలు సమర్పించారు. శ్రీ రాఘవ రాయల మూల బృందావనాకి స్వర్ణ కవచ, పుష్పాలతో అలంకరించారు. భక్తులు ముందుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి,స్వామి వారి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పల్లకి సేవలో భాగంగా, స్వామి మృత్తిక బృందావనాన్ని స్వర్ణ పల్లకిలో ఉంచి మఠం ప్రాకారంలో ఘనంగా ఊరేగించారు. ఉత్సవ మూర్తిని, గజ, కొయ్య, వెండి, బంగారు, నవరత్న రథోత్సవాలపై ఉంచి అశేష భక్తుల నడుమ ఘనంగా ఊరేగించారు. ఉత్సవ మూర్తికి ఉయ్యాల సేవ చేసి హారతి ఇచ్చారు.

# కౌలు రైతులందరికీ పంట రుణాలు ఇవ్వాలి - సీపీఐ



కోసిగి, అక్టోబర్ 20 (విభారె న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వాలని ఆదేశాలున్నప్పటికీ బ్యాంకులు కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయడంలో అలసత్వం చేస్తుందని రైతు సంఘం తాలూకా అధ్యక్షులు సీపీఐ మండల కార్యదర్శి ఎం. గోపాల్ సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఓంకార స్వామి విమర్శించారు శుక్రవారంనాడు అర్లబండ సింగల్ విండో సొసైటీ బ్యాంక్ అధికారికి రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారు హక్కుల చట్టం (2019) కూడా రుణాలు ఇవ్వాలని అలాగే గుర్తింపు కార్డులు పొందిన కౌలు రైతుల నుండి ఏ ఇతర పత్రాలు అడక్కుండానే ఎటువంటి షూరిట్ లేకుండానే పంట రుణాలు ఇవ్వాలని నిబంధనలు చట్టంలో పొందుపరిచారని వారు గుర్తు చేశారు. ఆ చట్టం ప్రకారమే బ్యాంకులో రుణాలు ఇచ్చి కౌలు రైతులను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో సాగు భూముల్లో 80% పంటలు పండిస్తున్నది కౌలురైతులే అని వారు అన్నారు. పంట రుణాలు అందించాలని ప్రభుత్వాలు చెపుతున్నప్పటికీ బ్యాంకులు మాత్రం పట్టించుకోవడంలేదని వారు ఆవేదన చెందారు. ఇప్పటికైనా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధన ప్రకారం 1,60,000 రూపాయిల వరకు ఎటువంటి షూరిటీ లేకుండానే కౌలు రైతులకు పంట రుణాలు అందించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే రుణాలు పొందిన కవులు రైతులకు సున్నా వడ్డీ పథకాన్ని వర్తింపజేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో కౌలు రైతులందరితో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నరసింహులు, కరుణాకర్, వీరేంద్ర, రాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతిదేవి అలంకారంలో శ్రీ కాళికామాత అమ్మవారు

## ఆకట్టుకున్న బిందెసేవ





పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఆళ్లగడ ప్రతినిధి అక్టోబర్ 20 విభారె న్యూస్ :- ఆళ్లగడ్డ పట్టణంలోని విశ్వరూప పారిశ్రామిక నగర్ లో వెలిసిన శ్రీ కాళికామాత ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా 6వ రోజు అయిన శుక్రవారం శ్రీ కాళికామాత అమ్మవారిని శ్రీ సరస్వతీదేవి అలంకారం చేసి పూజలు నిర్వహించారు. శ్రీ సరస్వతిదేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని భక్తుల దర్శనార్థం కొలువు మండపంలో ఉంచారు. శ్రీ సరస్వతిదేవి అలంకారంలో ఉన్న కాళికామాత అమ్మవారికి ఉదయం బి.రామకృష్ణ చార్యులు దంపతులు, దురుగడ్డ రామకృష్ణమాచార్యులు దంపతులు, వరలక్ష్మి కుటుంబ సభ్యులు, సాయంత్రం గోపాల్ ఆచారి దంపతులు, దురుగడ్డ బద్రీనారాయనాచార్యులు దంపతులు, తూనికపాటి కోటేశ్వరరావు దంపతులు ఉభయ దారులుగా వ్యవహరించి పూజలు నిర్వహించారు. అలాగే ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ చక్రానికి కుంకుమార్చనలు చేశారు. శ్రీ కాళికామాత ఆలయ కమిటీ అధ్యక్షులు శిల్పి దురుగడ్డ రవీంద్రాచార్యులు ఆధ్వర్యంలో దసరా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. విశ్వబ్రాహ్మణ సోదర సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ కాళికామాత అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కాళికామాత ఆలయ కమిటీ సభ్యులు, విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.ఆకట్టుకున్న బిందెసేవ....దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆరవ రోజు విశ్వ బ్రాహ్మణులు నిర్వహించిన బిందెసేవ కార్యక్రమం చూపరులను ఆకట్టుకుంది. విశ్వబ్రాహ్మణ యువకులు ఎర్రటి పంచెలు ధరించి కలశము తలపై ఉంచుకొని విశ్వ బ్రాహ్మణుల ఇళ్ల వరకు వెళుతుంటే వారు కలశం తలపై ఎత్తుకున్న యువకులకు కాల్లు కడుగుతూ పూజలు చేశారు. అలా ఆళ్లగడ్డ పట్టణం లోని విశ్వబ్రాహ్మణుల ఇళ్ల వద్దకు వెళుతూ ఊరంతా తిరిగారు.

## నంద్యాలలో అన్సర్ జువెలర్స్ ఆధ్వర్యంలో బంగారు నగల, ఆభరణాల ఎగ్జిబిషన్ ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సి



--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 20- నంద్యాల పట్టణం చామకాలువ సౌజన్య కళ్యాణ మండపంలో అన్సర్ జువెలర్స్ వారు బంగారు నగల ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు మలికిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబునిస్సా,బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ నాయకులు గంగిశెట్టి విజయకుమార్, రాముడు తదిరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే శిల్పా, ఎంపీ పోచాలు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా వివిధ రకాల డైమండ్స్ జ్యువెలరీని అన్సర్ జువెలర్స్ వారు ఎగ్జిబిషన్ కం సేల్స్ ప్రారంభించారని,ప్రారంభ ధర 5 వేల నుండి 50 వేల వరకు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంచడం జరిగిందని, పట్టణ ప్రజలు ఆదరించాలని కోరారు. అన్సర్ జువెలర్స్ యజమానులు అన్సర్, అమీర్ లు మాట్లాడుతూ ఆన్సర్ జ్యువెలర్స్ మరియు కిస్నా డైమండ్స్ వారి ఆధ్వర్యంలో సంయుక్తంగా ఎగ్జిబిషన్ కం సేల్స్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డైమండ్ రింగు 5000 నుండి ప్రారంభ ధర ఉందని, అలాగే 60 వేల నుండి నెక్లెస్ ధరలు ఉన్నాయని, 30 వేల రూపాయల నుండి నల్లల దండ ఉందని, నంద్యాల పట్టణ, పరిసర గ్రామ ప్రజలు సందర్శించి ఆదరించాలని కోరారు. ఏరియా సేల్స్ మేనేజర్ మహబూబ్ మాట్లాడుతూ వినియోగదారులకు ఎమ్మార్పి ధరలకే మా కిస్నా డైమండ్ జ్యువెలరీ అందుబాటులో ఉందన్నారు. వినియోగదారులకు 90 శాతం బై బ్యాక్ ఆఫర్ ఉందని, అలాగే 95% ఎక్స్చేంజ్ ఆఫర్ ఉందని, ఐజి హాల్ మార్క్ కూడా ఉందన్నారు. రింగులు 7వేల నుండి 25 వేల రూపాయల వరకు, ఇయర్ రింగులు పది వేల నుండి లక్షన్నర వరకు, నెక్లెస్లు 65000 నుండి ప్రారంభ ధర ఉందని ప్రతి ఒక్కరూ మా షోరూంను సందర్శించాలని ఆయన కోరారు. డైమండ్ సంబంధించిన బంగారు వజ్రాలు దొరుకుతాయని, ప్రజలకు అందుబాటులో ధరలు ఉంచామని, నంద్యాల పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. మంచి మంచి బంగారు నగలు మోడల్స్ ఈ ఎగ్జిబిషన్ లో పెట్టామని తెలియజేశారు.

## శ్రీ సరస్వతీ దేవి అలంకరణలో మహాలక్ష్మి అమ్మవారు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధిఅక్టోబర్20:- నంద్యాల తెలుగు పేటలో శ్రీ మద్దులేటి లక్ష్మి నృసింహా స్వామి దేవస్థానం,.దసరా శరన్న వరాత్రుల మహోత్సవం.శ్రీ సంస్వతీదేవి అమ్మవారి కి ఊంజల సేవా కార్యక్రమం దసరా శరన్నవరాత్రుల శుద్ధ షష్టి శుక్రవారం మూలానక్షత్రం పుస్కరించుకుని ఆలయం లో ఉత్సవమూర్తి శ్రీ మహాలక్ష్మి అమ్మ వారు శ్రీ సరస్వతీ దేవి అలంకరణలో అలంకరించి అమ్మ వారి అష్టోత్తరాలు తో సాముహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. తదుపరి శ్రీసరస్వతీదేవిఅమ్మవారికిఊంజలసేవాకార్యక్రమం నిర్వహించడం జరిగింది . భక్తులు అమ్మ వారి కుంకుమార్చన మరియు ఊంజల సేవా కార్యక్రమం లో ఆదిక సంఖ్యలో పాల్గొని ధర్శించుకొన్నారు .

## మున్సిపల్ కార్యాలయంలో ఉద్యోగుల గ్రీవెన్స్ డే

### వెంకట దాస్ అసిస్టెంట్ కమిషనర్



---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 20:- కలెక్టర్ ఉత్తర్వులమేరకు నెలలో ప్రతినెల 3వ శుక్రవారం ఉద్యోగుల గ్రీవెన్స్ డే లో భాగంగా మున్సిపల్ కార్యాలయం యందు ఉద్యోగుల గ్రీవెన్స్ డే నిర్వహించినట్లు మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ తెలిపారుప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన సమస్యలు,.ప్రతిఉద్యోగితనదరఖాస్తులో సిఎఫ్ఎంఎస్ ఐడి తప్పని సరిగా వేయాలనిసూచించారు.ఉద్యోగులసంక్షేమంకోసం ప్రభుత్వం ఉద్యోగుల గ్రీవెన్స్ డేను నిర్వహిస్తోందని ఆయన పేర్కొన్నారు.

## 23వ వార్డులో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ఫ్రఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 20:-నంద్యాల పట్టణం 23వ వార్డు పరిదిలో ఎమ్మెల్యే శిల్పా ఉచిత మినరల్ ప్లాంట్ ను శుక్రవారం ప్రారంభించారు. నంద్యాల ప్రజలకు తమవంతు సేవలను అందించడమే కర్తవ్యంగా భావించి శిల్పాసేవాసమితి ఆధ్వర్యంలో 23వ వార్డు పరిదిలో 35 వ శిల్పా ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం సంతోషంగాఉందని నంద్యాల ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా, స్థానిక వార్డు కౌన్సిలర్ రాజ్యలక్ష్మి,వార్డుఇంచార్జిపార్థుడు,వైసీపీ నాయకులు సోమశేఖరెడ్డి, సాయిరాంరెడ్డి, స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఏషియన్ గేమ్స్ విజేతలకు సీఎం జగన్ అభినందనలు

సెఎంను కలిసిన పలువురు క్రీడాకారులు

రాష్ట్రంలో క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారన్న రోజా

అమరావతి,అక్టోబర్20 ): అంతర్జాతీయ వేదికలపై తెలుగు వారి ఖ్యాతిని నిలబెడుతున్న ఏపీ క్రీడాకారులను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అభినందించారు. ఏషియన్ గేమ్స్లో పాల్గొన్న ఏపీ క్రీడాకారులుకోనేరు హంపి, బి.అనూ ష, యర్రాజీ జ్యోతిలు సీఎం జగన్ను శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో కలిశారు. క్రీడాకారుల్ని ఏపీ పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా దగ్గరుండి సీఎం జగన్ దగ్గరకు తీసుకెళ్లారు. ఇటీవల జరిగిన ఆసియా క్రీడల్లో సాధించిన పతకాలను విజేతలు సీఎం జగన్కు చూపించారు. స్పోర్ట్స్ పాలసీ ప్రకారం క్రీడాకారులకు ఇచ్చే నగదు పురస్కారాన్ని ఏపీ ప్రభుత్వం ఇప్పటికే విడుదల చేసింది. మొత్తం రూ. 4.29 కోట్లను క్రీడాకారులకు ప్రభు త్వం అందించింది. ఏషియన్ గేమ్స్ లో మెడల్ సాధించిన విన్నర్లు సీఎం జగన్ను కలిశారని మంత్రి రోజా తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. మెదటిసారి భారత దేశానికి ఈ క్రీడాపోటీల్లో 107 మెడల్స్ వచ్చాయని.. ఏపీ నుంచి 13 మంది రిప్రజెంట్ చేస్తే 8మందికి మెడల్స్ వచ్చాయన్నారు. మెడల్స్ సాధించిన ప్లేయర్లకు నాలుగు కోట్ల 29 లక్షల రూపాయలు రిలీజ్ చేశామన్నారు. జగన్ చెస్ చాలా బాగా ఆడుతా రని... అందుకే కోనేరు హంపిని చూశాకా చెస్ గేమ్ను కూడా విస్తృతంగా ప్రారంభించాలని సీఎం ఆదేశించారన్నారు. ఆడుదాం ఆంధ్ర ద్వారా పిల్లల్లోని ట్యాలెంట్ను బయటకు తీసుకువస్తామన్నారు. జగనన్న సీఎం అయ్యాక స్పోర్ట్స్కు మంచి రోజులు వచ్చాయని తెలిపా రు

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190